# సా....గుతున్న విచారణ !

మన ముద్ర గురించి నెలకిందట విచారణ ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే ఈ విచారణ మందుకొడిగా సాగుతున్నందుకు బాధగా ఉంది. మనకు తెలిసిన సమాచారం మేరకు ఇప్పటివరకు రోజుకు 5,6 మంది ప్రకారం 50,60 మందిని మాత్రమే విచారించినట్లుగా తెలిసింది. రోజుకు 40,50 మందిని విచారించినచో మనం ఆశించినట్లుగా 3 నెలలో పూర్తవుతుంది. సి.ఎం. కార్యాలయం నుంచీ లేదా డి.జి.పి. కార్యాలయం నుండి ప్రత్యేక ఆదేశాలు వచ్చినచో ఆగమేఘాల మీద ప్రత్యేక బృందాలతో 3 నెలలలో పూర్తిచేయగలరు. నల్లకుంట పోలీసులు సి.ఐ.డి. కి పంపించారు. మా దగ్గరకు వచ్చింది కదా ఏదో విచారిస్తాం అనే విధంగా సి.ఐ.డి. అధికారులు వ్యవహరిస్తున్నారు. పాపం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారికి తన బంగారు తెలంగాణలోని ముద్ర నందలి 1500 మంది ఉద్యోగులు, 4,5 వేల మంది కస్టమర్ల గురించి పెద్దగా ఆసక్తి లేనట్లుగా వుంది.
ఢిల్లీ పీఠం... బి.ఆర్.ఎస్..... టార్గెట్ మోదీ అనే విధంగా ఏవేవో పగటి కలలు కంటున్నారు. ఇందులో భాగంగానే అతితెలివితో ఇటీవల బి.జె.పి. నాయకులు ఏదో చేస్తున్నారని ఓ స్టింగ్ ఆపరేషన్ నిర్వహించారు. రేవంత్‌రెడ్డి విషయంలో సక్సెస్ అయినట్లుగా ఈసారి కూడా ఈ స్టింగ్ ఆపరేషన్ సక్సెస్ అవుతుందని భావించారు. వాస్తవంగా మోదీ, అమిత్‌షా, జె.పి. నడ్డా లాంటివాళ్ళు ఏదైనా డీల్ చేయాలనుకుంటే వాళ్ళ స్థాయి వేరు. మధ్యవర్తులుగా ఎవరైనా స్వాములను పంపాలనుకుంటే అయోధ్య, వారణాశిల నందు వున్న అతి పెద్ద ఆధ్యాత్మిక ధార్మికవేత్తలను లేదా చినజీయర్ స్వామిలాంటివాళ్లను ఉపయోగించుకుంటారు. ఫాంహౌస్‌లో బుడ్డా ఫకీర్ వాళ్లలాగా ఉడతలు పట్టే సదాసీదా స్వాముల లాగా కనిపించారంటే అసలు విషయం ఏంటో ఎవరైనా చెప్పగలరు. పరిటాల రవి కేసులో బయట జరిగిన ప్రాక్టికల్ ఆపరేషన్ వేరు ? తెరవెనుక నడిపించిన సూత్రదారులు వేరు... అయితే మొత్తం అంత నా కనుసన్నల ద్వారానే జరిగిందని మొద్దుశీను ఓ హీరోలాగా నెత్తిన వేసుకున్నారు. ఆపరేషన్‌లో మొద్దుశీను పాల్గొన్న మాట వాస్తవమే అయినప్పటికి అతని పాత్ర పరిమిత స్థాయిలోనే సాగింది. ఈ విషయాలు సి.బి.ఐ. విచారణలో వెలుగుచూశాయి. మొద్దుశీనును జైలులో ఓం ప్రకాష్ అనే వ్యక్తి హత్య చేశాడు. నేనే స్వయంగా హత్య చేశానని ఓం ప్రకాష్ కూడా హీరోలాగా ప్రకటించుకొని చివరకు జీవితఖైదు వంటి శిక్షతో చనిపోయేంత వరకు జైలులో మగ్గారు. ఓం ప్రకాష్‌కు కూడా తెరవెనుక ప్రముఖ వ్యక్తులు అతని మీద వేసుకోమని చెప్పి నాటకం ఆడించారు. ఆ తరహాలో కె.సి.ఆర్. ఫాంహౌస్ వ్యక్తులను తన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంతో ఆట ఆడించి అట్టర్ ఫ్లాప్ సినిమా లాగా బోర్లపడ్డారు ఇక్కడ ఇతని అతితెలివి రివర్స్‌అయ్యింది. మన ముద్రకు న్యాయం జరగాలంటే.... ముద్ర ద్రోహులకు శిక్ష పడాలంటే మరో బలమైన ఉప్పెన రావాలి. రాజకీయ నాయకుల ద్వారా ప్రజాప్రతినిధుల ద్వారా అధికారుల ద్వారా న్యాయస్థానాల ద్వారా పడని శిక్షలు భగవంతుని ద్వారా తప్పనిసరిగా పడతాయి. అందుకే పెద్దలు పాపాలు పరాకాష్ఠకి చేరినపుడు పంచభూతాలు కన్నెర్ర చేస్తాయని అన్నారు. ఆ తరహాలో కె.సి.ఆర్.లాంటివాళ్లు ఇంకా ప్రముఖులు బలవంతులు కావచ్చు మనకు భగవంతుడు ఉన్నాడు. ఈ భగవంతుని తీర్పు ముందు సాదాసీదా మానవులైన కె.సి.ఆర్., ఎం.ఎల్.ఏ. జయపాల్ యాదవ్, జస్టిస్ చంద్రకుమార్ (చందాల కుమార్) హెచ్.ఆర్.సి. ఛైర్మన్ జస్టిస్ జి. చంద్రయ్య, మెంబర్ ఎన్. ఆనందరావు తదితరులు బలాదూర్ అని ఈ సందర్భంగా హెచ్చరించడమైనది. ఇలాగే జలగలలాంటి జోనల్ మేనేజర్లకు, మరికొంతమంది అవినీతి రీజనల్ మేనేజర్లకు ఇతర సీనియర్ దొంగమేనేజర్లకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లకు ఎప్పుడు ఏ టైంలో ఏ విధమైన శిక్ష పడుతుందో తెలియని విధంగా పరిస్థితులు రోజురోజుకు మారిపోతున్నాయి. ముఖ్యంగా యూట్యూబ్ లం కొడుకును పిచ్చి కుక్కను కొట్టినట్లు కొట్టడానికి కొంతమంది వెతుకతున్నారు.

**- తిప్పినేని రామదాసప్పనాయుడు**

ఛైర్మన్

తేది : 02-11-2022